పార్టీ కార్యకర్తలే బీఆర్ఎస్‌కు పునాది

అలంపూర్, అక్టోబర్ 1: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటుందని, కార్యకర్తలే పార్టీకి గట్టి పునాది అని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. ఆదివారం అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలుఅభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్త శ్రీనివాసులు కుటుంబానికి రూ.2లక్షల బీమా నగదును ఎమ్మెల్యే అందజేశారు. అలంపూర్ మున్సిపాలిటీలోని ఈద్గాకు రూ.20 లక్షలతో ప్రహరీ, రూ.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్ల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య శ్రేణులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం

గద్వాల రూరల్, అక్టోబర్1: సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణలో అమలవుతున్న ఆసరా పథకం వృద్ధులకు ఎంతో భరోసా ఇస్తున్నదని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశాన్నికే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని శెట్టిఆత్మకూర్‌లో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామస్తులు శాలువా, పూలబొకేతో ఘనంగా సన్మానించారు. గ్రామంలోని ఆంజనేయస్వామిని దర్శించుకుని, ప్రచారం ప్రారంభించారు. ఎర్రవల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పలుకరించారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ఓటేస్తే గద్వాల నియోజకవర్గాన్ని అమ్ముతారని అన్నారు. మరోసారి నియోజకవర్గ ప్రజలంతా సీఎం కేసీఆర్‌ను, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సంజీవులు, గ్రామ సర్పంచ్ శివమణి, బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌నాయుడు, శివకుమార్, సత్యనారాయణ, గోపిరెడ్డి, అనంతరెడ్డి, రాజారెడ్డి, హనుమంతురెడ్డి, మోహన్‌రెడ్డి, భరత్‌కుమార్, వీరాంజనేయులు, లక్ష్మన్న, మన్యస్వామి, గోపాల్, శాంతిరాజు, మణ్యం, కృష్ణ, నీలేశ్వర్‌రెడ్డి, బీచుపల్లి, వేణు పాల్గొన్నారు.

మల్లాపురంలో వైద్య సిబ్బంది జ్వర సర్వే

తండాలో పర్యటిస్తున్న వైద్య సిబ్బంది

గట్టు, అక్టోబర్ 1: మండలంలోని మల్లాపురంతండాలో జ్వరాలు ప్రబలడంతో ఆదివారం వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించారు. వైద శిబిరం ఏర్పాటు చేసి ఇంటింటినీ సందర్శించారు. అనారోగ్యం బారిన పడిన వారి గురించి వాకబు చేశారు. ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు చెప్పారు. కలరా, టైఫాయిడ్, మలేరియా జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గట్టు సీహెచ్ఓ ఉస్సేన్, జిల్లా మలేరియా టీం, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తను సన్మానించిన ఎమ్మెల్యే

శాస్త్రవేత్త కృష్ణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

ఉండవెల్లి అక్టోబర్ 1: ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మద్దిలేటి, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు కృష్ణ, చంద్రయాన్-3కి సాఫ్ట్‌వేర్ రూపలకల్పనలో విజయం సాధించారు. కృష్ణ తన స్వగ్రామం ఉండవెల్లికి రావడంతో ఎమ్మెల్యే అబ్రహం కుటుంబ సభ్యులను ఇంటికి పిలిచి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ చంద్రయాన్ 3 విజయవంతంపై తెలంగాణ రాష్ట్రానికి, అలంపూర్ నియోజకవర్గానికి ఎంతో పేరు ప్రక్యతలు తీసుకురావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రేఖవెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శాకాహార ధర్మ ప్రచార ర్యాలీ

అయిజ, అక్టోబర్ 1: గాంధీ జయంతిని పురస్కరించుకుని అయిజ పీఎస్ఎస్ఎం, బీచుపల్లిలోని హనుమ పిరమిడ్ ధ్యాన శక్తి మహాక్షేత్రం సంయుక్తంగా సోమవారం అయిజ పట్టణంలో శాకాహార ధర్మ ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అయిజ పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటలకు కర్నూల్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభమై గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి, కట్టకింద తిమ్మప్పస్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శాకాహార ర్యాలీ పట్టణ పురప్రముఖులు, ప్రజలు అశేష సంఖ్యలో హాజరై దిగ్విజయం చేయాలని కోరారు.

మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం

- ధరూరులో గర్భిణులకు సామూహిక సీమంతం
- సారె, పసుపు, కుంకుమ అందజేత

ధరూరు, అక్టోబర్ 1: రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని, మహిళలకు, బాలికలకు పెద్దన్నగా సీఎం కేసీఆర్ నిలిచారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లతో కలిసి గర్భిణులకు సారె, పండ్లు, పసుపు, కుంకుమ అందించారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో గర్భిణులకు ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతం కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. కల్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్టు వంటి పథకాలను కేసీఆర్ అమలు చేస్తున్నారని, షీటీం, భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకుంటున్నాడని, అలాగే బాలికల కోసం కస్తుర్బాపాఠశాలలు, గురుకులాలు ఏర్పాటు చేశారని అన్నారు. అనంతరం కేసీఆర్ స్టడీసర్కిల్ ఫౌండర్ బండ్ల జ్యోతి మాట్లాడుతూ తల్లీ, బిడ్డ, అవ్వలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, ఒంటరి మహిళకు అండగా నిలిచిన మన పెద్దన్న కేసీఆర్ రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పోరాటం చేసి పార్లమెంట్‌లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేయించి, మన జీవితాలకు వెలుగునిచ్చారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో, రాజకీయ పదవుల్లో మహిళల యుగం మొదలైందన్నారు. ప్రజాక్షేత్రంలో పనిచేసే నాయకుడిని ఎన్నుకునే సమయం వచ్చిందని, కారుగుర్తుకు మనమంతా అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, సర్పంచ్ పద్మమ్మ, ఎంపీటీసీ శివలీల, మహిళా నాయకురాలు మధుమతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, చక్రధర్‌రావు, బండ్ల విజయ్, పుల్లారెడ్డి, సాగర్, విజయ భాస్కర్ రెడ్డి, మహిళలు, గర్భిణులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ధరూరులో సారె, పసుపు,కుంకుమ అందుకున్న గర్భిణులతో ఎమ్మెల్యే బీకేఎంఆర్, బండ్ల జ్యోతి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

గద్వాల, అక్టోబర్ 1: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో పీఆర్‌టీయూ-టీఎస్ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విడుతల వారీగా నెరవేర్చుతూ వచ్చిందన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను చేపట్టిందన్నారు. అయితే అనివార్య కారణాల వల్ల ప్రక్రియ నిలిచిపోయిందని, తిరిగి చేపట్టే విధంగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే ఉపాధ్యాయులకు పీఆర్సీతో పాటు ఐఆర్ ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ స్టడీసర్కిల్ ద్వారా టెట్ అభ్యర్థులకు ఇచ్చిన కోచింగ్‌లో ఎక్కువమంది అభ్యర్థులు ఉతీర్ణులయ్యారని చెప్పారు. సెంటర్ నిర్వాహకుడు ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూస్తాం..

రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం పని చేస్తున్నదని ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి అన్నారు. జిల్లాసర్వసభ్య సమావేశంలో ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. త్వరలో మల్టీజోన్-2, ఆగిపోయిన ప్రమోషన్స్, బదిలీలు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఒప్పించి ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. పండిట్, పీఈటీ అప్‌గ్రేడేషన్ కోసం కృషి చేస్తామన్నారు. పీఆర్‌సీ, ఐఆర్ ఉద్యోగులకు సంతృప్తికరంగా తేవడానికి కృషి చేస్తామన్నారు. దేశంలో ఎక్కడైనా హెల్త్‌కార్డు వర్తించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిమ్మారెడ్డి, వేణుగోపాల్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, బీఎస్ ఆనంద్, శ్రీధర్, సోమశేఖర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్‌గౌడ్, నాగర్‌దొడ్డి వెంకట్రాములు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

ఆర్డీఎస్ఆ నకట్టకు ఇన్‌ఫ్లో

అయిజ, అక్టోబర్ 1: కర్ణాటకలోని ఆర్డీఎస్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఎగువన కురుస్తున్న వానలకు ఆదివారం ఇన్‌ఫ్లో 6,658 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 6,200 క్యూసెక్కులు నమోదైంది. ఎగువ నుంచి వచ్చే వరద ఆనకట్టపై నుంచి దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి చేరుతోంది. ఆర్డీఎస్ ప్రధాన కాల్వకు 458 క్యూసెక్కుల నీరు చేరుతున్నట్లు కర్ణాటక ఆర్డీఎస్ డీఈ శాంతరాజు తెలిపారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.8 అడుగుల మేర నీటి మట్టం ఉన్నట్లు పేర్కొన్నారు. కర్ణాటకలోని టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో 1,080 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 9,791 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 55.737 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల గరిష్ఠ నీటి మట్టానికి గానూ ప్రస్తుతం 1617.94 అడుగుల నీటి మట్టం ఉన్నట్లు టీబీ డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

నేడు వాల్మీకి భవన ప్రారంభోత్సవం

మల్దకల్, అక్టోబర్ 1: జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతన వాల్మీకి భవన ప్రారంభోత్సవానికి జిల్లాలోని వాల్మీకి బోయలు పెద్దఎత్తున తరలిరావాలని అధ్యక్షుడు పశురాముడు కోరారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభమవుతుందన్నారు.

వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ విడుదల

అలంపూర్, అక్టోబర్ 1: అలంపూర్ క్షేత్రంలో ఈ నెల 15 నుంచి 24 వరకు నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు అన్నారు. ఆదివారం అలంపూర్ జోగుళాంబ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేశ్ హాజరయ్యారు. ఈవో పురేందర్‌కుమార్, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TECHNICIAN

★ మహబూబ్‌నగర్ పట్టణంలో ఎంటర్‌ప్రైజెస్ షాపులో కమిషన్ పద్ధతిలో పనిచేయుటకు ఎలక్ట్రికల్ టెక్నిషియన్ కావలెను. సంప్రదించండి. సెల్: 8185062909

NT-MBNR

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME & DOB

★ I, Rampuram Sundaramma M/o No. 14864049P Rank Sep/MT Name Rampuram Ashok Kumar Reddy Unit 5114 ASC Bn(MT) C/O 99 APO, Panagarh. WB. R/o H.No. 2-32, Vill- Julapally, Teh- Gandeed, Dist- Rangareddi, State- Andhra Pradesh, Pin- 509337. Have changed my Name Ramduram Sundharamma to Rampuram Sundaramma and date of birth 15 Jul 1974 to 01 Jan 1974 Vide affidavit dated 29 Sep 2023.

NT-310247

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794